క్లుప్తంగా

20 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక



ఎమ్మెల్యే కాటసాని సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన సుంకేసుల గ్రామస్తులు

బనగానపల్లె రూరల్ : అవుకు మండలం సుంకేసుల గ్రామంలోని టీడీపీకి చెందిన 20 కుటుంబాలు ఆ పార్టీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. శుక్రవారం ఎమ్మెల్యే కాటసాని స్థానిక స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుధాకర్, నాగసుబ్బరాయుడు సుభాన్, రమణ, లక్ష్మయ్య, శ్రీను, శివశంకర్, చిన్నచౌడయ్య, నీలం చౌడయ్య, చాంద్ బాషా, చంద్రయ్య, చిన్నచంద్రయ్య, బాలచంద్రుడు, సుబ్బరామయ్య, శ్రీనివాసులు, వెంకటసుబ్బయ్య వెంకటచౌడయ్య తదితరులకు ఎమ్మెల్యే వైఎస్సార్‌సీపీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో సుంకేసుల గ్రామ వైఎసాసర్‌సీపీ నాయకులు బాలనాగేశ్వరరెడ్డి,కైప పార్థసారధిరెడ్డి, పల్లె పురుషోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీని వీడి...



చలంరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన సంజీవనగర్ కాలనీవాసులు

బేతంచెర్ల: పట్టణంలోని సంజీవనగర్ కాలనీవాసులు శుక్రవారం టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. మద్దిలేటిస్వామి, మధు, మధు కృష్ణ తదితరులకు మున్సిపల్ చైర్మన్ చలం రెడ్డి, ఉర్దూ అకాడమీ డైరక్టర్ ముర్తుజావలీ వైఎస్సార్‌సీపీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో కాలనీ నాయకులు రాజు, నిరంజన్, మద్దిలేటి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

3, 4 వార్డులలో ఎన్నికల ప్రచారం

పట్టణంలోని 3, 4 వార్డులలో ముస్లిం మైనార్టీ సోదరులు, వైఎస్సార్‌సీపీ నాయకులు దస్తగిరి, సయ్యద్, వలీబాషా, సలీం, ఫిరోజ్, సంధానీ ఎన్నికల ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని కోరారు.

వైఎస్సార్‌సీపీతోనే రాష్ట్రాభివృద్ధి



ప్రజలకు అభివాదం చేస్తున్న బుగ్గన అర్జున్‌రెడ్డి

ప్యాపిలి: వైఎస్సార్‌సీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని పీఆర్ పల్లిలో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ బోరెడ్డి శ్రీరామిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బొర్రా మల్లికార్జునరెడ్డి తదితరులతో కలిసి ఆయన విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు పర్వతం శ్రీనివాసరెడ్డి, ప్రేమసాగర్ రెడ్డి, నరసింహారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రాజా రెడ్డి, వెంకటేశ్, రామాంజనేయులు, సంజీవరెడ్డి, బాలీశ్వర యాదవ్, జీవన్ రెడ్డి, చిన్నపుల్లారెడ్డి, జనార్ధన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సాయికృష్ణారెడ్డి పాల్గొన్నారు.


కొండపేటలో ప్రచారం



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న నదీం

డోన్ : పట్టణంలోని కొండపేట, పాతపేటలో శుక్రవారం స్థానిక ముస్లిం పెద్దలు రియాజ్, అబ్దుల్లా, అక్బర్‌బాషా ఆధ్వర్యంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీమ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఐకమత్యాన్ని, సోదరభావాన్ని దెబ్బతీయాలని చూస్తున్న కూటమిని ఓడించాలని, వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.

తాగునీటి సమస్య తలెత్తకూడదు



మాట్లాడుతున్న ఎంపీపీ

సంజామల: గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ పోచా రమాదేవి ఆదేశించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ అధ్యక్షతన ఎంపీడీఓ నాగకుమార్ ఆధ్వర్యంలో మండల మీట్ నిర్వహించారు. ముందుగా తమ పరిధిలో జరిగిన అభివృద్ధిని వివిధ శాఖల అధికారులు వివరించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ ఎండలు తీవ్రమైనందున వడదెబ్బ తగలతకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎక్కడైనా తాగునీటి సమస్య ఏర్పడితే వెంటనే పరిష్కార చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎంపీపీ సూచించారు. కార్యక్రమలంలో వైస్ ఎంపీపీలు చిన్న బాబు, ముదిగేడు రాజశేఖర్ రెడ్డి, ఎంపీటీసీలు ఆకుమల్ల గౌరిగారి కిరణ్ కుమార్ రెడ్డి, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

బాబు ఉత్తుత్తి హామీలను నమ్మొద్దు!

- ప్రజలను మభ్యపెట్టడం చంద్రబాబు నైజం
- గతంలో ఒక్క హామీనైనా సక్రమంగా అమలు చేశాడా?
- మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి



ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

డోన్ రూరల్ : చంద్రబాబు ఉత్తుత్తి హామీలను నమ్మొద్దని, ఆయన ఇచ్చిన మాటమీద నిలబడే వ్యక్తి కాదని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఎద్దేవా చేశారు. 2014లో మాయమాటలతో మభ్యపెట్టి అధికారం చేజిక్కించుకున్న చంద్రబాబు కనీసం ఒక్క హామీనైనా సక్రమంగా అమలు చేశారని అని ప్రశ్నించాడు. మండల పరిధిలోని గోసానిపల్లి, చింతలపేట, కొచ్చెర్వు గ్రామాలలో శుక్రవారం మంత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన సభల్లో మంత్రి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు విద్యార్థులకు బస్ పాస్‌లు ఇవ్వడంతోనే ఆర్‌టీసీ నష్టాలలో ఉందన్న చంద్రబాబు నాయుడు ... ఇప్పుడు మాత్రం మహిళలకు ఉచిత బస్సు పాస్‌లు ఇస్తానని హామీ ఇవ్వడం సిగ్గు చేటన్నారు. గతంలో గ్యాస్ సిలిండర్‌లు సబ్సిడీ కింద ఇస్తామని చెప్పి చేతులెత్తేసిన ఈ పెద్దమనిషి ఇప్పుడేమో ఉచితంగా ఇస్తానంటూ మహిళలను మళ్లీ మభ్యపెడుతున్నారని ధ్వజమెత్తారు. బాబు బూటక హామీలు నమ్మొద్దని, ప్రజల వద్దకే పాలన సాగించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వదించాలని ఈ సందర్భంగా మంత్రి ప్రజలను కోరారు.

సొంతూరుకు రోడ్డు వేయించలేని 'కోట్ల'

టీడీపీ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి సొంతరూకు రోడ్డు వేయించలేదని, ఇప్పుడేమో అభివృద్ధి చేసి చూపుతానంటూ ప్రగల్బాలు పలుకుతున్నారని మంత్రి బుగ్గన ఎద్దేవా చేశారు. గతంలో కోట్ల, కేఈ కుటుంబాలు మంత్రులుగా పని చేశారు కదా... ఏ మాత్రం అభివృద్ధి చేశారో చూపించాలని డిమాండ్ చేశారు. తాను అంకితభావంతో డోన్‌ను అన్నిరకాలుగా అభివృద్ధి చేశానని వివరించారు. రెండు నెలలో నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ గోరుకల్లు నుంచి తాగునీరు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ రాజ్‌కుమార్‌యాదవ్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రామచంద్రుడు, మాజీ సింగిల్ విండో చైర్మన్ సోమేష్‌యాదవ్, గ్రామ సర్పంచ్‌లు బాలమ్మ, సూర్యచంద్రుడు, రాధమ్మ, నాయకులు మాధవస్వామి, గంగాధర్‌రెడ్డి, క్రిష్ణారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, మన్సూర్‌రెడ్డి, ఈశ్వరరెడ్డి, సూర్యప్రతాప్‌రెడ్డి, మద్దిలేటిరెడ్డి, వెంకటరామిరెడ్డి, ఆర్.కె.నాయుడు, మధుసూదన్‌రెడ్డి, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

మభ్యపెట్టడం 'బాబు' నైజం



మహిళలకు అభివాదం చేస్తున్న మంత్రి బుగ్గన

డోన్ : ప్రజలను మభ్యపెట్టడం చంద్రబాబు నైజమని, ఆయన బూటకపు హామీలను నమ్మొద్దని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని 8, 9, 10, 11వ వార్డులలో శుక్రవారం మంత్రి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అడుగడుగునా స్థానిక ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. పూలమాలలు,బొకేలు సమర్పించడమే కాకుండా శాలువాలతో ఘనంగా సత్కరించారు. చిన్నారులు ఎంతో ఉత్సాహంగా బుగ్గనను పూలబాటపై నడిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు ఎన్నికల మేనిఫెస్టోలో సూపర్‌సిక్స్ అంటూ ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. వీటిని మోసం పీక్స్ అని అంటే సమంజసంగా ఉంటుందని ఎద్దేవా చేశారు. పాతికేళ్ల యువత భవిష్యత్తుకు తాను గ్యారెంటీ అని హామీ గుప్పిస్తున్న చంద్రబాబు గతంలో ప్రకటించి నిరుద్యోగ భృతి ఎంత మందికి ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు.

కోట్ల, కేఈ స్థానికులే కాదు...

టీడీపీ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, ఆయనకు మద్దతునిస్తున్న కోట్ల, కేఈ కుటుంబీకులు అసలు స్థానికులు కాదని మంత్రి మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. వారిది ఏ ఊరు, ఏ నియోజకవర్గం, ఇక్కడ వారు చేసిన అభివృద్ధి ఏమిటో ముందు ప్రజలకు చెప్పాలన్నారు. నియోజకవర్గంలోని గ్రామాల పేర్లు తెలియని వ్యక్తులు కూడా తాను చేసిన అభివృద్ధిని విమర్శిస్తుండటం విడ్డూరంగా ఉందన్నారు

నేడు మంత్రి బుగ్గన ఎన్నికల ప్రచారం

ప్యాపిలి: ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి శనివారం ప్యాపిలి మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని వైఎసాస్సార్‌సీపీ నాయకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం మునిమడుగు, అలేబాదు, అలేబాదుతండా, సాయంత్రం గార్లదిన్నె, ఊటకొండ గ్రామాల్లో మంత్రి ప్రచారం చేస్తారని తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చి మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

వైఎస్సార్‌సీపీలోకి భారీగా వలసలు

- మంత్రి బుగ్గన సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన మూడు గ్రామాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు

డోన్ : ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి వలసల జోరు కొనసాగుతోంది. పట్టణాలు, గ్రామాల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం సైతం మంత్రి బుగ్గన స్వగృహంలో 200 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. వైఎస్సార్ సీపీలో చేరిన వారికి మంత్రి పార్టీల కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

● మంత్రి బుగ్గన సమక్షంలో బి. రామదుర్గం గ్రామానికి చెందిన బోయ సుధాకర్, రామచంద్రుడు, పెద్దయ్య, క్రిష్ణమూర్తి, హరిప్రసాద్, ఆటో నాయుడు, సురేష్, చెన్నకేశవులు,లక్ష్మన్న, రామాంజనేయులు, శివలింగడు, రాముడు, వెంకటేష్, గిడ్డయ్య, ఉబ్బరాజు, తిరుమలగిరి పెద్దయ్య, మారెల్ల రాజు, సూరన్న, రాజు, మల్లికార్జున, మహేష్, ప్రకాష్, బింగి క్రిష్ణప్ప, మహేష్, శంకరయ్య, అంకాలప్ప, రాజు, కుమ్మరి పరమేష్, చెన్నకేశవులు వైఎస్సార్‌సీపీలో చేరారు.

● ప్యాపిలి మండలం చిన్నపూదెళ్ల గ్రామానికి చెందిన రామదాసు, శ్రీనివాసులు, కాంతా, నాయుడు, కౌలుట్ల, రవి, విజేయుడు, జడ్డి, అంజనయ్య, రంగడు, లక్ష్మన్న, నెట్టి, శ్రీనివాసులు, జానయ్య, పవన్, డానియల్, సుదర్శన్, పెద్దరాముడు తదితరులు మంత్రి బుగ్గన సమక్షంలో టీడీపీని వీడి వైఎస్సార్‌సీలో చేరారు.

● మండలంలోని కొత్రాయి గ్రామంలో సింగిల్ విండో అధ్యక్షుడు తిరునాంపల్లె తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు వెంకటేశ్వరరెడ్డి, విజయమోహన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, తిరుమలరెడ్డి, మణిధర్ రెడ్డి, శివకుమార్ రెడ్డి, వడ్డె సుంకన్న, బాల క్రిష్ణ, సుంకారి కొండ, బసోలి, రామచంద్రుడు, వెంకటాద్రి, సురేంద్రారెడ్డి, వెంకన్న, వడ్డె సుధాకర్, మదనగోపాల్, సూరన్న, రామయ్య, రంగనాయకులు తదితరులు మంత్రి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు.

● నంద్యాల జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు పోస్టు ప్రసాద్, కౌన్సిలర్ ఆర్ట్ రమణ, అగ్రిగోల్డ్ వీరాంజి, డీలర్ క్రిష్ణల ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన పలువురు మంత్రి బుగ్గన సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వడ్డె పార్వతమ్మ, అనంతమ్మ, లక్ష్మీదేవి, రవికుమార్, మద్దమ్మ, అంజి, జయమ్మ, కులుసుంబి, మాదక్క, శ్రీకాంత్, మురళి, రఫీ, లక్ష్మీదేవి, ప్రమీల, నాగేశ్వరెడ్డి, తిరుపాల్, తిరుపతమ్మ, జయమ్మ, జ్యోతి, షేక్షావలి, వెంకటేశ్వరి, విజయకుమారి, గోవిందమ్మ, లక్ష్మి, లక్ష్మీదేవి, అనిత, వరలక్ష్మి, జ్యోతి, క్రిష్ణవేణి, రామేశ్వరి, పేతూర్ దస్తగిరమ్మ, లక్ష్మీదేవి, నాగమ్మ, సరోజ, లత, సుంకులమ్మ, పవన్, సుమిత్ర, పక్కీరా, రామాంజనేయులు, రాములమ్మ, సుజాత, రాజు, పూజారి లక్ష్మి, శేఖర్, థెరిస్సా, రఘునాథ్‌రెడ్డి, వెంకటలక్ష్మమ్మ, బోయ పద్దు, వెంకటేశ్వరమ్మ, మదన్, లక్ష్మీదేవి, కొండారెడ్డి, సాయి, నాగేంద్ర, నాగరాజు, వడ్డె లక్ష్మి, పోలకల్ తదితరులు వైస్సార్‌సీలో చేరారు.



మంత్రి బుగ్గన సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన 31వ వార్డు మహిళలు





మంత్రి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన ప్యాపిలి మండలం చిన్నపూదెళ్ల గ్రామస్తులు, మంత్రి బుగ్గన సమక్షంలో చేరిన డోన్ యువకులు



కోత్రాయి గ్రామస్తులు



బి.రామదుర్గం గ్రామస్తులు

సంక్షేమం, అభివృద్ధి సీఎం జగన్‌తోనే సాధ్యం



ఆర్ఎస్ రంగాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి

బేతంచెర్ల: మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురంలో శుక్రవారం నాయకులు యామసాని రామమహేశ్వర్‌రెడ్డి, జగన్ మోహన్‌రెడ్డి, సర్పంచ్ రాజు, ఉప సర్పంచ్ సత్యం రెడ్డి, ఎంపీటీసీ నాగేషు, మద్దిలేటి స్వామి చైర్మన్ రామచంద్రుడు ఆధ్వర్యంలో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి సీఎం జగన్‌తోనే సాధ్యమని, ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఎంపీపీ కోరారు.

సంజీవనగర్ కాలనీలో....

పట్టణ పరిధిలోని సంజీవనగర్ కాలనీలో వైఎస్సార్‌సీపీ మండల నాయకులు లక్ష్మిరెడ్డి, తిరుమలేశ్వర్ రెడ్డి, బుగ్గన చంద్ర శేఖర్ రెడ్డి, కాలనీవాసులు నిరంజన్, నాగరాజు, మద్దిలేటి, మధు తదితరులు ఎన్నికల ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, పోచా బ్రహ్మందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రంగస్వామి, నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, తిమ్మయ్య,తిమోతి, మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

మండలంలోని సిమెంట్ నగర్‌లో ఉర్దూ అకాడమీ, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరక్టర్లు ముర్తుజావలీ, ఖాజా హుసేన్ గ్రామ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహిచారు.

5న మంత్రి బుగ్గన ఎన్నికల ప్రచారం

బేతంచెర్ల: మండల పరిధిలోని తవిసి కొండలో ఈనెల 5న ఉదయ హుసేనాపురం, గూటుపల్లె, నాగమల్లకుంట, రహిమానుపురం, సాయంత్రం ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి శుక్రవారం తెలిపారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

బాబుకు ఓటుతో గుణపాఠం చెప్పాలి





పార్టీలో చేరిన అంకిరెడ్డిపల్లెకు చెందిన సుబ్బరాయుడు కుటుంబంతో ఎమ్మెల్యే కాటసాని, పార్టీలో చేరిన బందార్లపల్లె నాయకులతో ఎమ్మెల్యే కాటసాని

కొలిమిగుండ్ల: చంద్రబాబు మాయ హామీలు నమ్మొద్దని, ఆయనకు ఓటుతో గుణపాఠం చెప్పాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ప్రజలకు సూచించారు. శుక్రవారం అంకిరెడ్డిపల్లెలో ఇంటింటి ప్రచారం నిర్వహించేందుకు వచ్చిన వారికి వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కేపీ రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు,నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. యువకులు జగనన్న పాటలకు డ్యాన్స్‌లు చేస్తు బాణసంచా కాల్చుతూ కేరింతలు కొట్టారు. మహిళలు గుమ్మడికాయలతో దిష్టి తీసి, తిలకం దిద్ది హారతులుపట్టి ఆహ్వానించారు. వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులతో అంకిరెడ్డిపల్లె కిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్ ఇంటింటికీ వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటేసి ఆశీర్వదించాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ చంద్రబాబు హామీలన్నీ బూటకమని, గతంలో ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా సక్రమంగా అమలు చేయలేదని గుర్తు చేశారు. ప్రజల వద్దకే పాలన సాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అంబటి రామ్మోహన్‌రెడ్డి, యాతం వెంకటనారాయణరెడ్డి, శేషశయనారెడ్డి, ప్రదీప్‌రెడ్డి, అంబటి నరసింహారెడ్డి, కొప్పుల చంద్రశేఖర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, పులిచెర్ల విశ్వనాథరెడ్డి, అన్నెం రమణారెడ్డి, పెద్దబొజ్జయ్య, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి వలసలు

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి వలసలు జోరందుకున్నాయి. అంకిరెడ్డిపల్లెలో ఎన్నికల ప్రచారినికి వచ్చిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో పలువురు టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరారు. దేరంగుల సుబ్బరాయుడు, నాగేష్, కిట్టు, శ్రీనివాసులతో పాటు 20 మంది కుటుంబ సభ్యులు వైఎస్సార్‌సీపీలో చేరాయి. అలాగే బందార్లపల్లెకు చెందిన టీడీపీ నాయకులు మక్కల కేశవ, రామయ్య, శివనారాయణ, జయప్రకాష్, మంజుల రాము, మక్కల ఆంజనేయులుతో పాటు 20 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఉమ్మాయిపల్లె తండాకు చెందిన శివనాయక్, కోర్నపల్లెకు చెందిన సుంకరి శేఖర్,షేక్ బాషా వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పుకున్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యం

సంజామల: వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సైనికుల్లా పని చేయాలని ఆ పార్టీ నేతలు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని కానాలలో శుక్రవారం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి గుండం సూర్య ప్రకాష్ రెడ్డి,జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మల్కిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి, ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రచార విభాగ జోనల్ ఇన్‌చార్జ్ పోచా శీలా రెడ్డి, ఎంపీపీ పోచా రమాదేవితో కలసి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమని కాటసాని జయమ్మ, కోడలు కాటసాని మేధాశ్రీ రెడ్డి ఎన్నికల ప్రచారం, రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా కాటసాని జయమ్మ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో కానాల వైఎస్సార్ సీపీ నాయకురాలు పద్మావతమ్మ, నాయకులు కేసిరెడ్డి శివారెడ్డి, వైస్ ఎంపీపీ చిన్నబాబు, కూడాల చంద్రశేఖర్ రెడ్డి,పులి పుల్లారెడ్డి, పెద్దయ్య పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని పెట్నికోటలో శుక్రవారం వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ కాటసాని ప్రసాదరెడ్డి, మాజీ జెడ్పీటీసీ ఎర్రబోతుల ఉదయ్‌భాస్కర్‌రెడ్డి ఇంటింటి ప్రచారం చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన మేలు గురించి వివరించారు. ఎమ్మెల్యేగా కాటసాని రామిరెడ్డి,ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకు రామిరెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

బనగానపల్లె : పట్టణంలోని ఎన్జీఓ, పంచమపేట కాలనీల్లో శుక్రవారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు కాటసాని ఓబులరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిచారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. రాష్ట్ర ముస్లిం మైనార్టీ ప్రధాన కార్యదర్శి అత్తార్‌జాహెద్, అత్తార్ అఖిల్, మాజీ ఎంపీటీసీ అబ్దుల్ ఫైజ్, జీఎం టాకీస్ ఆరీఫ్, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు రామలింగారెడ్డి, జగదీశ్వరరెడ్డి, రాజారెడ్డి, నారాయణరెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాసులు, భరత్, మధుసూదన్, పెద్దన్న, దస్తగిరి, తిరుపమయ్య, ఖాసీం, నాగమయ్య, కుమార్, కంబగిరి, గౌడ నాగరాజు, కలాం, ముక్తియార్, కిశోర్, సత్యంరెడ్డి రమణ, కృష్ణారెడ్డి, దేవుడు, గౌస్, బాలు, రామాంజనేయులు పాల్గొన్నారు.

కోవెలకుంట్ల: ప్రతి కుటుంబానికి మేలు చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మరోమారు పట్టం కట్టాలని గ్రామ సచివాలయాల బనగానపల్లె నియోజకవర్గ కోఆర్డినేటర్ జీసీఆర్ సూర్య నారాయణరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ బీవీ నాగార్జునరెడ్డి ప్రజలను కోరారు. కోవెలకుంట్ల పట్టణంలోని బసిరెడ్డిబావి వీధి, గడ్డవీధి, నాగులకట్ట వీధి, నరసింహారెడ్డి ఆసుపత్రి తదితర కాలనీల్లో శుక్రవారం వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రామిరెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. రైతు సంఘం అధ్యక్షుడు కానాల రవీంద్రనాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు చిక్కేపల్లి ప్రసాదరెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, గజ్జెలరెడ్డి, దశరథరామిరెడ్డి పాల్గొన్నారు.

అవుకు: మండల పరిధిలోని శుక్రవారం జూనూతల, కొండమనాయునిపల్లె గ్రామాలలో వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకుడు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులైన కాటసాని రామిరెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు.

అవుకు: మండల పరిధిలోని చెర్లోపల్లెలో శుక్రవారం నాయకులతో కలిసి వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కాటసాని రామిరెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. జేసీఎస్ కన్వీనర్ తల్లం సుబ్రహ్మణ్యం, నాయకులు చిన్న కంబగిరిస్వామి, వెంకటేశ్వర్లు, శేషఫణి శెట్టి, శంకర్, నాగభూషణం, బాచం శ్రీనివాసరెడ్డి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



కానాలలో మాట్లాడుతున్న కాటసాని జయమ్మ



ప్రచారం నిర్వహిస్తున్న కాటసాని ప్రసాదరెడ్డి, ఉదయ్‌భాస్కర్‌రెడ్డి



వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గుర్తులను ఓటర్లకు వివరిస్తున్న కాటసాని ఓబులరెడ్డి



చెర్లోపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న కాటసాని తిరుపాల్ రెడ్డి



జూనూతలలో ఇంటింటి ప్రచారం చేస్తున్న చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి

వ్యాపారులకు అండగా ఉంటాం



ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని సన్మానించిన మండి, క్లాత్‌మర్చంట్ అసోసియేషన్ సభ్యులు

బనగానపల్లె రూరల్ : వ్యాపారులకు అండగా ఉంటామని, తమవంతు సహాయ సహకారాలు అందజేస్తామని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఆర్యవైశ్యభవనంలో శుక్రవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మండి మర్చంట్, క్లాత్ మర్చంట్ అసోసియేషన్ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే వ్యాపారులను ఉద్దేశించి మాట్లాడారు. పట్టణంలో క్లాత్‌మార్చంట్ అసోసియేషన్ భవన నిర్మాణానికి ఐదు సెంట్ల స్థలం కేటాయించడంతోపాటు భవన నిర్మాణానికి తనవంతు సహాయం అందజేశామని గుర్తు చేశారు. అదేవిధంగా మండి మార్చంట్ అసోసియేషన్‌కు సొంత భవనం నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే ఎన్నికలు పూర్తికాగానే ఆర్యవైశ్యులకు ప్రత్యేక కళ్యాణ మండపం నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీకి సంపూర్ణ మద్దతు ప్రకటించిన నాయకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గాథంశెట్టి వేనుగోపాల్, వేంకటేశ్వరస్వామి ఆలయ జీర్ణోద్ధరణ కమిటీ అధ్యక్షులు డాక్టర్ రవికుమార్, నూకల వెంకటసుబ్బయ్య, నూకల విజయ్ కుమార్, పీఎస్ సత్యనారాయణ, శివచంద్రయ్య, సురేంద్రబాబు, శ్రీరామ వెంకటసుబ్రహ్మణ్యం, చక్రపాణి, జక్కానాగరాజు, గుండారవికుమార్, కిశోర్, నాగేంద్ర, రామకృష్ణ, ఆర్య వైశ్య మహిళా జిల్లా అధ్యక్షురాలు సుప్రజ, స్వర్ణలత, నూకల విశాలక్ష్మీ, డాక్టర్ మహమ్మద్‌హుస్సేన్, న్యాయవాది అబ్దుల్‌ఖైర్ పాల్గొన్నారు.

డోన్ డిపోకు కొత్త బస్సు

డోన్ టౌన్ : డోన్ ఆర్టీసీ డిపోకు కొత్త ఎక్స్‌ప్రెస్‌ను మంజూరు అయ్యిందని డిపో మేనేజర్ శశిభూషణ్ తెలిపారు. ఈ బస్సును శుక్రవారం అనంతపురం రూటుకు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎన్ఎంయూ, ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు, అధికారులు,సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.